# 30న జాతీయ లోక్ అదాలత్



సమావేశంలో మాట్లాడుతున్న ఆమనగల్లు ప్రథమ శ్రేణి న్యాయమూర్తి కాటం స్వరూప

- ఆమనగల్లు ప్రథమ శ్రేణి న్యాయమూర్తి కాటం స్వరూప

ఆమనగల్లు, డిసెంబర్ 17 : ఆమనగల్లు కోర్టు ఆవరణలో ఈ నెల 30న నిర్వహించే జాతీయ లోక్ అదాలత్‌ను ఆమనగల్లు, కడ్తాల్, మాడ్గుల, తలకొండపల్లి మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆమనగల్లు ప్రథమ శ్రేణి న్యాయమూర్తి కాటం స్వరూప తెలిపారు. లోక్ అదాలత్ కార్యక్రమం ఉద్దేశించి ఆదివారం కోర్టు ఆవరణలో పోలీస్ కో ఆర్డినేషన్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. బాధితులు పెద్ద సంఖ్యలో లోక్ అదాలత్‌కు హాజరై సమస్యలను రాజీ మార్గంలో పరిష్కరించుకునేలా పోలీసులు కృషి చేయాలన్నారు. సమావేశంలో సీఐ వెంకటేశ్వర్లు, ఎస్ఐ బలరాం, సిబ్బంది పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో వేంకటేశ్వరస్వామి కల్యాణం



షాద్‌నగర్ టౌన్, డిసెంబర్ 17: షాద్‌నగర్ పట్టణంలోని వేంకటేశ్వరస్వామి కల్యాణోత్సవాన్ని భక్తులు ఆదివారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. శ్రావణ నక్షత్రం సందర్భంగా దేవాలయంలో ఉదయం నుంచి ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారి కల్యాణోత్సవాన్ని నిర్వహించినట్లు అర్చకులు తెలిపారు. ప్రతి నెలలో వచ్చే శ్రావణ నక్షత్రం రోజున స్వామివారి కల్యాణోత్సవాన్ని అంగరంగ వైభవంగా చేస్తున్నామన్నారు. అదే విధంగా దేవాలయ ప్రాంగణంలో స్వామివారి పల్లకీసేవను వైభవంగా నిర్వహించారు. దేవాలయ ప్రాంగణం గోవిందా నామస్మరణతో మార్మోగింది. అనంతరం దాతల సహకారంతో భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని తనిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు పాల్గొన్నారు.

## మౌలిక వసతులు కల్పించాలి

ఆమనగల్లు, డిసెంబర్ 17 : ఆమనగల్లు మున్సిపాలిటీ పరిధిలోని విద్యానగర్ కాలనీలో మౌలిక వసతులు కల్పించాలని కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు పాషా ప్రభుత్వాన్ని కోరారు. ఆదివారం విద్యానగర్ కాలనీలో సంఘం సభ్యులతో సమావేశంలో ఆయన మాట్లాడారు. కాలనీలో మిషన్ భగీరథ వాటర్ పైప్ లైన్, ఓవర్ హెడ్ ట్యాంక్, సీసీ రోడ్లు, వీధి దీపాలు, అంతర్గత మురుగు కాల్వల నిర్మాణం, పార్కు తదితర సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లామన్నారు. వాటి పరిష్కారానికి కృషి చేస్తానని హామీనిచినట్లు తెలిపారు. సమావేశంలో సంఘం ప్రధాన కార్యదర్శి జంగయ్య, కోశాధికారి సుదర్శన్, ముఖ్య సలహాదారులు పాండు, పత్యానాయక్, జాయింట్ సెక్రటరీలు వెంకటేశ్వర్ రెడ్డి, సభ్యులు పర్వతాలు, ఆరిఫ్, రమేశ్, రాఘవ, మాల్యానాయక్, తావుర్య, రాములు, సురేశ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు దుప్పట్ల పంపిణీ



దుప్పట్లు పంపిణీ చేస్తున్న లయన్స్ క్లబ్ ప్రతినిధులు, స్థానికులు

పెద్దఅంబర్‌పేట, డిసెంబర్ 17: లయన్స్ క్లబ్ ఆఫ్ నల్లగొండ న్యూలైఫ్ వారు ఉదారత చాటారు. చలికాలంలో నిరుపేదలకు ఆసరాగా నిలిచారు. దాత జల దశరథ సహకారంతో అందించిన దుప్పట్లను ఆదివారం పెద్ద అంబర్‌పేటలో సంస్థ ప్రతినిధులు నిరుపేదలకు అందజేశారు. కార్యక్రమంలో క్లబ్ ప్రెసిడెంట్ మధుసూదన్‌రెడ్డి, ట్రెజరర్ సంతోష్‌రెడ్డి, ప్రతినిధులు బొర్రె సురేశ్, జానారెడ్డి, ఉదయ్ భాస్కర్, నరసింహ పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం

ఆమనగల్లు, డిసెంబర్ 17 : ఆమనగల్లు మున్సిపాలిటీకి చెందిన వస్పుల వెంకటేశ్ అనారోగ్యంతో మృతి చెందాడు. కల్వకుర్తి మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. బాధిత కుటుంబ సభ్యులకు మాజీ ఎమ్మెల్యే ఎడ్మ కిష్టారెడ్డి మెమోరియల్ ట్రస్టు ద్వారా రూ. 5 వేల ఆర్థిక సాయం అందజేశాడు. ఆయన వెంట మిడ్జిల్ జడ్పీటీసీ సభ్యుడు భీమయ్య గౌడ్, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు గుత్తి బాలస్వామి, మాజీ సర్పంచ్ అశ్విత్, నాయకులు మత్తయ్య, వస్పుల రంజిత్, రాములు, వెంకటేశ్ పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులకు సహకరించాలి

కడ్తాల్, డిసెంబర్ 17 : గ్రామంలో చేపట్టే అభివృద్ధి పనులకు పార్టీలకతీతంగా సహరించాలని సర్పంచ్ భారతమ్మ అన్నారు. ఆదివారం మండల పరిధిలోని చరికొండ గ్రామ పంచాయతీలో గల 12వ వార్డులో జీపీ నిధులు రూ.5 లక్షలతో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులను స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు తెలిపారు. గ్రామంలోని ప్రతి వార్డులో సీసీ రోడ్లు, అండర్‌గ్రౌండ్ డ్రైనేజీల నిర్మాణాలను చేపట్టామన్నారు. పారిశుద్ధ్య పనులను పకడ్బందీగా నిర్వహించేందుకు ప్రణాళికలు రూపొందించామన్నారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ నరేశ్, వార్డు సభ్యురాలు శాంతి, నాయకులు సోమ్లా, అంజినాయక్, మోత్యా, చంద్రు, అమర్‌సింగ్, భాస్కర్, రవి, బాలు తదితరులు పాల్గొన్నారు.

## స్వాములకు మైనార్టీ నాయకుడు అన్నదానం



అన్నదాతను సన్మానిస్తున్న జడ్పీటీసీ అవినాశ్‌రెడ్డి తదితరులు

షాబాద్, డిసెంబర్ 17: షాబాద్ మండల కేంద్రంలోని హనుమాన్ దేవాలయంలో అయ్యప్పస్వాములకు ఆదివారం మైనార్టీ నాయకుడు ఎండీ ముస్తఫా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం జడ్పీటీసీ అవినాశ్‌రెడ్డి మైనార్టీ నేత ముస్తఫాను సత్కరించారు. నాలుగు సంవత్సరాల నుంచి ముస్తఫా అయ్యప్పస్వాములకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం సంతోషంగా ఉందని గురుస్వామి తెలిపారు. కార్యక్రమంలో గురుస్వాములు దర్పల్లి రవీందర్‌గౌడ్, కావలి బాల్‌రాజ్ యాదవ్, ఎల్.నర్సింహులు, అయ్యప్పస్వాములు గోపాల్, సతీశ్‌యాదవ్, లక్ష్మణ్, మహేశ్, మహేందర్‌గౌడ్, మల్లేశ్, శ్రీశైలం, యాదయ్య, కృష్ణ తదితరులున్నారు.

## ఆపదలో ఆదుకోవడమే ట్రస్టు లక్ష్యం



ఆర్థిక సాయం అందజేస్తున్న జడ్పీటీసీ దశరథ్‌నాయక్

కడ్తాల్, డిసెంబర్ 17 : మండలంలో ఆపదలో ఉన్న ప్రతి ఒక్కరిని ఆదుకోవడమే ట్రస్టు లక్ష్యమని రాధాకృష్ణ మెమోరియల్ చారిటబుల్ ట్రస్టు చైర్మన్, జడ్పీటీసీ దశరథ్‌నాయక్ అన్నారు. ఆదివారం మండల కేంద్రానికి చెందిన దొరగంటి జంగయ్య, సాలార్‌పూర్ వరణ్ మృతి చెందారు. విషయం తెలుసుకున్న జడ్పీటీసీ స్థానిక నాయకులతో కలిసి బాధిత కుటుంబాలను పరామర్శించారు. ఈ సందర్భంగా రాధాకృష్ణ ట్రస్టు తరఫున బాధిత కుటుంబాలకు ఐదు వేల చొప్పున రూ.10 వేలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాధాకృష్ణ ట్రస్టు ఎల్లప్పుడు పేద ప్రజలకు అండగా ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీటీసీ ప్రియ, మాజీ ఎంపీపీ సువాలీపంతానాయక్, మాజీ ఎంపీటీసీ సాయిలు, వార్డు సభ్యులు శంకర్, బాబా, జగన్, చంద్యా, పాండు, నాయకులు దాస్యు, జైపాల్, బన్సీలాల్, శ్రీను, లాలు, శ్రీకాంత్, అంజి, సురేశ్, రాజు, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలి

కడ్తాల్, డిసెంబర్ 17 : ప్రస్తుత పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టి చట్టబద్ధత కల్పించాలని ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్‌చార్జి కంద పెద్ద నర్సింహ డిమాండ్ చేశారు. ఎస్సీ వర్గీకరణకు చేపట్టాలని డిమాండ్ చేస్తూ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఈ నెల 23న ఢిల్లీలో నిర్వహించనున్న ఛలో ఢిల్లీ మహా ధర్నాకు సంబంధించిన కరపత్రాలను ఆదివారం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం ఎదుట ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 2014లో జరిగిన లోకసభ ఎన్నికల్లో అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశపెట్టి చట్టబద్ధత కల్పిస్తామని చెప్పిన బీజేపీ ప్రభుత్వం ఎస్సీలను మోసగించిందని విమర్శించారు. ఎస్సీ వర్గీకరణ చేపట్టక పోవడంతో మాదిగలు అన్ని రంగాల్లో వెనుకబడిపోయారని తెలిపారు. ఎస్సీ వర్గీకరణ చేపట్టాలని డిమాండ్ చేస్తూ ఢిల్లీలోని నిర్వహించే మహాధర్నాలో అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎంపీటీసీ ఇందిర, నాయకులు దేవేందర్, మహేందర్, మల్లేశ్, శ్రీనివాస్, శ్రీకాంత్, నర్సింహ తదితరులు పాల్గొన్నారు.



కరపత్రాలను ఆవిష్కరిస్తున్న నాయకులు

## పథకాలను సద్వినియోగం చేసుకోవాలి



సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం

చేవెళ్లటౌన్, డిసెంబర్ 17: కేంద్ర ప్రభుత్వ పథకాలను అర్హులైన పేద ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కే.ఎస్. రత్నం అన్నారు. వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమం ద్వారా ఆదివారం చేవెళ్ల మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జనవరి 25 వరకు ఈ కార్యక్రమం కొనసాగుతుందన్నారు. ఉజ్వల భారత్, సుకన్య సమృద్ధి యోజన, ఆయుష్మాన్ భారత్ ముద్రా యోజన, ప్రధాన మంత్రి ఆవాస్ యోజన వంటి పథకాల కింద అర్హుత కలిగిన వారు సంకల్ప యాత్ర సందర్భంగా దరఖాస్తులు చేసుకోవచ్చని, తురువాత కూడా పంచాయతీ కార్యదర్శులను సంప్రదించి దరఖాస్తులు అందించవచ్చని చెప్పారు. కార్యక్రమంలో చేవెళ్ల సర్పంచ్ బండారి శైలజ, నాయకులు నాగరాజ్, అనంత్ రెడ్డి, శ్రీను తదితరులు పాల్గొన్నారు.


నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

**WANTED**

★ రామకృష్ణ గ్రూపు (A.P., న్యూఢిల్లీ No.1) శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల/పేషెంట్ల సేవకు ఇంటి/వంటపని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లు 12/24 గంటల డ్యూటీ కొరకు కావలెను. ఏజెంట్లకు 5 వేలు కమీషన్. 9281452762, 9515108830. NT-314474

**పూజారి కావలెను**

★ సాయిబాబ దేవాలయంలో నిత్య పూజలు చేయుటకు పూజారి కావలెను. మంచి జీతంతో పాటు వసతి కల్పించబడును. గ్రా॥ మైల్వార్, మం॥ బషీరాబాద్, జిల్లా VKB. సంప్ర: 9248186695. NT-317022

గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.



మన రాష్ట్రం మన పత్రిక

నమస్తే తెలంగాణ

Telangana Today

FOR LOCAL TO GLOBAL NEWS

పుట్టినరోజు, పదవీ విరమణ, వార్షికోత్సవ శుభాకాంక్షలు,
వర్ధంతి, జయంతి, లీగల్ నోటీసులు
మరియు ఇతర ప్రకటనల కొరకు
ఈ దిగువ తెలిపిన నెంబర్లపై సంప్రదించగలరు.

ప్రకటనల విభాగం సెల్: 80966 77655

వికారాబాద్/పరిగి/శంకర్‌పల్లి : 80966 77665
తాండూర్/కొడంగల్ : 80966 77668
ఇబ్రహీంపట్నం/మహేశ్వరం : 80966 77962